ఒడియా పాఠశాలల్లో తెలుగు సిఆర్‌పిలను తొలగించాలి

విశాలాంధ్ర-సోంపేట: ఒడియా ఐటిడిఎ పాఠశాలల్లో తెలుగు సిఆర్‌పిలను తొలగించాలని ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (అపోటా) డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఒడియా లింగ్విస్టిక్ మైనార్టీ గిరిజన విద్యార్థులు పలు ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్నారని వారికి ఒడియా మీడియం ఉపాధ్యాయులను నియమించాల్సి ఉండగా తెలుగు సిఆర్‌టిలతో ఖాళీలను భర్తీ చేసి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2012, 2014, 2018లో జరిగిన డిఎస్సీలో నోటిఫై చేయని 34 ఒడియా ఉపాధ్యాయ ఖాళీలను 2024 డిఎస్సీ ద్వారా భర్తీ చేయాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సత్యనారాయణపాడి, భాస్కర్‌పాడి, బృందావన్ దొళాయి తదితరులు ఉన్నారు.

భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: దేశ స్వతంత్ర సమరంలో ఎంతో పోరాట స్ఫూర్తిని చూపి, తన యవ్వనంలోనే దేశ స్వతంత్రం కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన యోధుడు భగత్ సింగ్ అని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రంకై జరిగిన పోరాటంలో బ్రిటిష్ పరాయి పాలకుల బానిస సంకెళ్ల విముక్తికై సాగిన వీరోచిత స్వాతంత్ర ఉద్యమంలో ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ 23 సంవత్సరాల యవ్వన ప్రాయంలో ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. అంతరాలు, అసమానతలు లేని సమాజం కోసం భగత్ సింగ్ వీరోచిత పోరాటం చేశారని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మహేష్, స్టీఫెన్, వసంత కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: ఈ మండలం దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్రం జాషువా జయంతి వేడుకలు శని వారం ఘనంగా నిర్వహించారు. నవయుగ కవి, చక్రవర్తి గుర్రం.జాషువ చిత్రపటానికి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కె.వీరభద్రరావు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వీరభద్రరావు మాట్లాడుతూ, జాషువా సంఘ సంస్కరణే లక్ష్యంగా సాహిత్యాన్ని సృష్టించి, తెలుగు సాహితీ లోకంలో దిగ్గజ వ్యక్తిగా నిలిచిన వ్యక్తి అని అతని రచనలలో గబ్బిలము, ఫిరదౌసి, ముంతాజ్ మహల్ మిక్కిలి పేరెన్నికగన్నవి అన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలులో, కె.రేష్మా ప్రథమస్థానం, డి.లహరి ద్వితీయ స్థానం, కె.అర్చన తృతీయ స్థానములో నిలిచారు. విజేతలకు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి.కామేశ్వరరావు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమములో తూట భాస్కరరావు, ఆధికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, చిన్నారావు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత వివేకానంద

విద్యార్థులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: స్వామి వివేకానందుడు మన దేశానికి మాత్రమే కాదు, యావత్తూ ప్రపంచ యువత కు స్ఫూర్తి దాతగా నిలిచారని స్వామి వివేకానందుడు మన దేశానికి మాత్రమే కాదు, యావత్తూ ప్రపంచ యువత కు స్ఫూర్తి దాతగా నిలిచారని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలంలోని మునసబుపేటలో ఉన్న గురజాడ గాయిత్రీ కళాశాలలో జిల్లా యువజ నోత్సవాలు సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమానికి శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని, యువశక్తిని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానందుడు యువత రానికి రోల్ మోడల్ అని అన్నారు. జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో విద్యార్థులు బాగా రాణించి జాతీయస్థాయి యువజనోత్సవాలకు అర్హత సాధించి జిల్లా కీర్తిని చాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, కళాశాల యాజమాన్యం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

టెన్నికాయిట్ పోటీలకు పలాస విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-పలాస: జమ్మూ కాశ్మీర్ లో ఈనెల 30 నుండి అక్టోబర్ 4 వరకు జరుగు 36వ జాతీయస్థాయి సబ్ జూనియర్ బాల బాలికల టెన్నికాయిట్ పోటీలకు పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తొందర శ్రావణి పాత్రో ఎంపిక అయిందని జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్వీ జోగారావు తెలిపారు. శ్రావణి పాత్రో ఎంపిక పట్ల అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ కుమార్ మల్లా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి దాశరధి, వ్యాయామ ఉపాధ్యాయులు తవిటయ్యలు అభినందించారు.

పారా లీగల్ వాలంటీర్ల నియామకానికై దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-టెక్కలి: ఆసక్తి గల అభ్యర్థులు పారా లీగల్ వాలంటీర్లు నియామకానికై దరఖాస్తుల ఆహ్వానించినట్లు సీనియర్ సివిల్ జడ్జ్ జే శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేయాలనుకున్న వారు 10వ తరగతి, మెట్రిక్యులేషన్ కనీస అర్హత కలిగి ఉండాలని, టెక్కలి నందిగాం, మెలియాపుట్టి, రెవెన్యూ మండలాల పరిధిలో నివాసితులై ఉండాలని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు రెండు పాస్ ఫోటోలు, ఆధార్ కార్డు, విద్యా సంబంధిత పత్రములు తో మండల న్యాయసేవాధికారి సంఘం కార్యాలయానికి ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు తీసుకోబడుతున్నట్లు తెలిపారు. వచ్చే నెల 5వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించుకోవాలని తెలిపారు. ఈ పారా లీగల్ వాలంటీర్లుగా నియమితులైన వారికి ఎటువంటి జీతాలు గాని, పారితోషకములు గాని, వేతనాలు గాని చెల్లించబడవని తెలిపారు.

మాదక ద్రవ్యాలకు బానిసకావద్దు : ఎస్పీ మహేశ్వరరెడ్డి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: గంజాయి, ధూమపానం, మద్యపానం వంటి మత్తు పదార్థాలకు బానిసకావొద్దని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల) లో శనివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ద ష్ప్రభావంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యం వినియోగానికి దూరంగా ఉండి, వీటి రవాణాను అరికట్టడంతో యువత భాగస్వామ్యం కావాలన్నారు. ప్రస్తుత సమాజంలో యువత సానుకూలం కంటే ప్రతికూల అంశాలకు ఆకర్శితులవుతున్నారన్నారు. విద్యా, పోలీసు శాఖలు సంయుక్తంగా మాదక ద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జీవితాలు నాశనమవుతాయని చెప్పారు. విద్యార్థి దశలో నేరప్రవృత్తి వైపు దృష్టి వ ళ్లిస్తే వారి జీవితాలు దుర్భరంగా మారతాయన్నారు. ప్రతి కళాశాలలోనూ యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్లు బుడుమూరు శ్రీరామ్మూర్తి, ఇప్పిలి కిశోర్, రఘు కార్తీక్, అడిషన్ ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ వివేకానంద, సీఐలు అవతారం. పైడపునాయుడు, స్వామినాయుడు, ఎస్ఐలు సందీప్కుమార్, మధ సూదనరావు, చిరంజీవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ చట్టం పకడ్బందీగా అమలవ్వాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో పౌర హక్కుల పరిరక్షణ, అత్యాచార నిరోధక చట్టం (పిసిఆర్ అండ్ పిఓఏ యాక్ట్) పై నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ స్థాయిల్లో పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. కమిటీలోని ఎనిమిది మంది నూతన సభ్యుల నియామకానికి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని అందులో నలుగురు ఎస్సీ, ఒక ఎస్టీ, ఇద్దరేసి చొప్పున బీసీ, ఓసీలు ఉండేలా చూడాలని, రానున్న మూడు నెలల్లో నిర్వహించే ఈ సమావేశానికి నూతన కమిటీ ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ కే.వి.మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఇప్పటి వరకూ నమోదైన అట్రాసిటీ కేసుల వివరాలను గురించి వెల్లడించారు. పలు కేసుల ప్రగతిని, ప్రస్తుత స్థితిని గురించి చెప్పారు. సమావేశంలో ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, వెనుకబడిన వర్గాలపై దాడులు, భూ కబ్జాలు, వారికి సంబంధించిన సమస్యలపై చర్యలు తీసుకునే విధంగా చూడాలని కలెక్టర్ ని కోరారు. కొన్ని ఎస్సీ, ఎస్టీ కేసులు పెండింగ్ లో ఉన్నాయని ఇంతవరకు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, తన దృష్టికి వచ్చిన కొన్ని కేసుల విచారణ కూడా పూర్తి కాలేదని అన్యాయం జరిగిన ప్రతి ఒక్క బాధితునికి న్యాయం జరిగే విధంగా చూడాలని జిల్లా ఎస్పీని కోరారు. నరసన్నపేట, శ్రీకాకుళం శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, గొండు శంకర్ లు మాట్లాడుతూ గడిచిన ప్రభుత్వంలో అట్రాసిటీ కేసులతో అన్యాయం జరిగిన కొందరు ఉద్యోగులకు న్యాయం చేయాలని, తమ తమ నియోజకవర్గ పరిధిలో భూ దందాలతో నష్టపోయిన వారిని ఆదుకోవాలని కోరారు. అలాగే అట్రాసిటీ కేసులలో బాధితులకు అందించాల్సిన పరిహారం పై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, సీతంపేట ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి అప్పారావు, ఏఎస్పీ శ్రీనివాసరావు, పలాస ఆర్డీవో భరత్ నాయక్, డీఎస్పీ సిహెచ్.వివేకానంద, సోషల్ వెల్ఫేర్ డీడీ విశ్వ మోహన్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ గెడ్డమ్మ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలతో దగాపడ్డ ప్రజలు

- కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తాం
- లబ్ధిదారులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణంలో ప్రజలు పూర్తిగా దగా పడ్డారని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలంలోని వాకలవలసలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీల్లోని ఇళ్లను ఎమ్మెల్యే శంకర్ అధికారులతో కలసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల ఇంటి కలను నెరవేర్చేందుకు ఇళ్లను మంజూరు చేస్తే అది గత ప్రభుత్వం మంజూరు చేసినట్టుగా చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక రూపాయి మాత్రమే ఇళ్ల నిర్మాణానికి మంజూరు చేసిందని వివరించారు. దీంతో కాలనీల్లో కనీస వసతులు కూడా కల్పించకుండా వైసీపీ మోసకారి ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా దగా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబునాయుడు కాలనీలను పరిశీలించి ప్రజలకు భరోసా కల్పించాలని ఎమ్మెల్యేలకు సూచించారని వివరించారు. మార్చిలోగా ఇళ్ల బిల్లులను పూర్తిస్థాయిలో చెల్లిస్తామని చెప్పారు. 2014- 19 మధ్య కాలంలో ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం పేరుతో తాము ఇళ్లను మంజూరు చేస్తే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దానిని జగనన్న కాలనీలుగా పేరు మార్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందజేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం అందించినట్టుగా చెప్పుకొని ఐదేళ్లు వైసీపీ పబ్బం గడిపిందన్నారు. అయితే పేదల కష్టాలు తెలుసుకున్న సీఎం చంద్రబాబునాయుడు మన ఇళ్లు - మన గౌరవం పేరిట జగనన్న కాలనీల్లో అసంపూర్తిగా నిలిచిన ఇళ్లను పూర్తి చేసుకునేందుకు లబ్ధిదారులకు బిల్లులు చెల్లించేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ధ్యేయం

ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర-పొందూరు: రాష్ట్రంలో ప్రతి పేదింటి కల నెరవేర్చడమే కూటమి ధ్యేయంగా పనిచేస్తుందని ఆమదాలవలస ఎంఎల్ఏ కూన రవికుమార్ అన్నారు. మండలకేంద్రం పొందూరులో నూతన కాలనీ వద్ద నిర్వహించిన మన ఇళ్ళు- మన గౌరవం కార్యక్రమం లో పాల్గొన్నారు. గత ప్రభుత్వం సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అస్తవ్యస్తంగా ఉండే కాలనీలను ఆదర్శవంతంగా తీర్చదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రవికుమార్ అన్నారు. ఇంటిస్థలం లేని పేదవారికి ఇంటిస్తలం అందించడంతో పాటు ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేపడుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన కాలనీలలో మౌలిక సదుపాయాలు, రోడ్డు సౌకర్యాలు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేసా రు. కాలనీలలో మౌలికసదుపాయాలకు అవసరమైన ప్రతిపాదతనలు సిద్ధం చేయాలని హౌసింగ్ పీడీ బి. నగేష్ కు సూచించారు.. గత ప్రభుత్వంలో నిలిచిపోవడంతో గృహనిర్మాణ బిల్లులకు సంభందించిన సర్వే నిర్వహించి నివేదిక ఇవ్వాలని మండల అధికారులను ఆదేశించారు. కాలనీలో ప్రతీ ఇంటికి తిరిగి వారికి అవసరమైన మౌలికవసతులపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహన్, పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీ రంగనాయకులు(చిన్న రంగా) అన్నెపు రాము, బలగ శంకర భాస్కర్, సీపాన శ్రీరంగనాయకు లు, బడానశేషాగిరినాయుడు, పొందూరు మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి, నెంబర్ 2 ఏం పి టీ సి అనకాపల్లి వాణి, తహసీల్దార్ రమేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఒడ్డుకు చేరిన మత్స్యకారుడు మృతదేహం

విశాలాంధ్ర-సోంపేట: మూడు రోజుల క్రితం బారువ కొత్తూరు సమీపంలో సముద్రంలో గల్లంతైన రట్టి అప్పన్న మృతదేహం కవిటి మండం ఒంటూరు తీర గ్రామం వద్ద శనివారం ఒడ్డుకు చేరింది. మరో మగ్గురితో కలిసి తెప్పపై వేటకు వెళ్లిన అప్పన్న తిరిగి వస్తుండగా సముద్రంలో తీవ్ర అలల తాకిడికి తెప్ప బోల్తా పడడంతో అప్పన్న గల్లంతైన విషయం తెల్సిందే. అప్పటి నుంచి గ్రామస్తులు సముద్రపు ఒడ్డున ఆచూకీ కోసం వెతికినప్పటికి గత రెండు రోజులు ప్రయోజనం లేకుండా పోయింది. చివరకు శనివారం ఉదయం ఒంటూరు వద్ద శవమై తేలడంతో ఆ కుటుంబీకులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మృతదేహం మూడు రోజులు పాటు సముద్రంలోనే ఉండిపోవడంతో బారువ ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శవపంచనామా అక్కడే నిర్వహించి కవిటి వైద్యాధికారుల ఆధ్వర్యంలో పోస్టుమార్టం అక్కడే నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. శనివారం సాయంత్రం అప్పన్న మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

ఘనంగా భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-టెక్కలి: అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎస్సీ హాస్టల్లో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోరాటాల ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ మానుకోవాలని, వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల అభివృద్ధి కోసం కృషి చేయాలని, కడపలో ఉక్కు పరిశ్రమ సాధనకై తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. అందరికీ నైపుణ్యం కలిగిన విద్య, మెరుగైన వైద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకై ఏఐవైఎఫ్ నిర్విరామంగా పోరాటం చేస్తున్నదని తెలియజేశారు. 32 మంది విద్యార్థి ప్రాణత్యాగాలతో సాధించుకున్నటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్ర విరమించుకోవాలని కోరారు. భగత్ సింగ్ స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ప్రేమ్ చెంద్, భరత్, సాయి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ అందరి బాధ్యత

- నినదించిన ప్రజా సంఘాల ప్రతినిధులు
- కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం: పోరాడి సాధించిన విశాఖ ఉక్కును ప్రజలంతా ముందుకు వచ్చి పరిరక్షించుకోవాలని వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పిలుపు నిచ్చారు. శనివారం వారు శ్రీకాకుళంలోని అంబేద్కర్ ఆడిటోరియం వద్ద అక్టోబర్ 2న విశాఖలో నిర్వహించనున్న ఉక్కు పరిరక్షణ శాంతి యాత్రపై కరపత్రాలు ఆవిష్కరించారు. వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర న్యాయ సలహాదారు, ఉత్తరాంధ్ర జర్నలిస్టుల సమాఖ్య అధ్యక్షులు చౌదరి లక్ష్మణరావు, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, కెవి జగన్నాథ రావు, కులావివక్ష నిర్మూలన సంఘం అధ్యక్షులు, బెలమర ప్రభాకర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రాకోటి రాంబాబు, ఏపి సీఎల్సీ, బి లక్ష్మణరావు, తోనంగి రామారావు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రతినిధి, బి కిషోర్, ఎం ఆర్ పి ఎస్ గోవింద్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బీన ఢిల్లీ రావు, ఎస్ ఎన్ పి ఎస్ జిల్లా కార్యదర్శి డి గణేష్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బి అప్పారావు, డిహెచ్ పి ఎస్, డి ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర-రణస్థలం: ఇళ్ల నిర్మాణాలు చేపట్టి వివిధ దశల్లో ఉన్న లబ్దిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వర రావు (ఎన్ఈఆర్) తెలిపారు. మండలంలోని మండల స్థాయి అధికారులతో మన ఇల్లు-మన గౌరవం లబ్ధిదారులు అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ.. శ్లాబ్ లెవెల్ తదితర లబ్దిదారులంతా అక్టోబరు నెల, పునాది స్థాయిలో ఉన్నవారు మార్చి నెలలోగా నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీ లు అధికారులు లబ్ధిధారులు పాల్గొన్నారు.

కళాకారుడు తోట రామారావు మృతి

అంత్యక్రియలలో పాల్గొన్న పలువురు కళాకారులు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని కొమ్ముపుట్టుగ గ్రామానికి చెందిన ప్రముఖ గాత్ర కళాకారులు తోట రామారావు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు కళాకారుడు తోట రామారావు అంత్య క్రియ లు కార్యక్రమంలో భాగంగా ఉద్దానం కళాకారులు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతుడు తోట రామారావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె ఇంటర్, రెండవ కుమార్తె 8 వ తరగతి చదువుతున్నారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంత కళా కారులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

సచివాలయాల ముందు బోర్డులు లేని దుస్థితి

దేవుపురం సచివాలయం

పెద్దలవునుపల్లి సచివాలయం

విశాలాంధ్ర-నందిగాం: సమయపాలన పాటించడం లేదు: వైసీపీ ప్రభుత్వ పాలనలో సచివాలయాలు ఏర్పాటు అయ్యాయని సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు సేవలు అందించారని అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గతంలో సిబ్బంది సమయానికి హాజరై తమ విధులను నిర్వర్తించే వారిని వారిపై పర్యవేక్షణ ఉండడంతో అలా ప్రవర్తించే వారని ప్రజలు పేర్కొంటున్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో సచివాలయాలపై పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని వారు అందుబాటులోకి రాకపోవడంతో సేవలో మృగ్యమయ్యాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇదిలా ఉండగా సచివాలయ కేంద్రాల్లో కనీసం బోర్డులు కరువయ్యాయని అధికారులు తక్షణమే స్పందించి బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

లడ్డులో కల్తీ జరిగిందని చేసిన ఆరోపణలు నిరూపించాలి

బాబు వ్యాఖ్యలకు నిరసనగా తమ్మినేని దేవాలయాల్లో పూజలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాజకీయ మనుగడ కోసం ఎంత కైనా వెనుకాడని నైజం అని చంద్రబాబు రాజకీయం చరిత్రలోనే ఉందని ఏపీ మాజీ స్పీకర్ పార్లమెంటరీ పరిశీలకులు తమ్మినేని సీతారాం అన్నారు. కలియుగ దైవం గా కోట్లాదిమంది భక్తుల నీరాజనాలు అందుకుంటున్న తిరుమలేశుని లడ్డు కల్తీ జరిగిందంటూ సరికొత్త నాటకానికి తెరలే పిన సీఎం చంద్రబాబు తను చేసిన ఆరో పణను ప్రజా సమక్షంలోని విరూపించాలని తమ్మినేని సవాల్ విసిరారు. శనివారం నిరసన కార్యక్రమం తమ్మినేని ఆధ్వర్యంలో నిర్వ హించారు. ముందుగా స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పార్టీ క్యాడర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఆడిన అబద్ధాలకు, తిరుమల పై చేసిన పాపాలకు ప్రక్షాళన చేసేందుకే ప్రత్యేక పూజలను రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. పాలిటిక్స్ డైవర్షన్ కోసమే పవిత్రమైన తిరుమల లడ్డు కల్తీ నాటకాన్ని చంద్రబాబు తెరపైకి తెచ్చారన్నారు. కార్యక్రమంలో యువ నాయ కులు తమ్మినేని చిరంజీవి నాగ్, ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జి చింతాడ రవి కుమార్, సీనియర్ నాయ కులు కోట గోవిందరావు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, బొడ్డేపల్లి నారాయణరావు, అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామ లరావు, ఎన్ని చంద్రయ్య, కుసుమంచి శ్యాం ప్రసాద్, పొన్నాడ చిన్నారావు, కుప్పిలి సత్యనారాయణ, గురుగుబిల్లి ప్రభాకర్‌రావు, చిలకలపల్లి సురేష్ గురుగుబెల్లి అప్పల నాయుడు, మొండే టి కూర్మారావు, చంద్రయ్య, అత్తులూరి రవికాంత్, విజయ్, వైసీపీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు చేసిన పాపం ప్రక్షాళకే ప్రత్యేక పూజలు : రెడ్డిశాంతి

హిరమండలం: రాజకీయ దుర్బు ద్ధితో కావాలని అసత్య ప్రచారంతో తిరుమలను, తిరుమల లడ్డూను, శ్రీ వేంకటేశ్వరస్వామి విశిష్టతకు సీఎం చంద్రబాబునాయుడు అప్రవిత్రం చేస్తున్నారని ఆ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకే శనివారం పాతపట్నం నియోజకవర్గంలోని హిరమండలం లోని శుభలయ మెట్టపై వెలసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మండల నాయకులు, కార్య కర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముందుగా ఆలయ మార్గ మెట్లకు పసుపు కుంకుమలు పెడుతూ ఆలయానికి కార్యకర్తలతో చేరుకున్నారు. కార్యక్రమం లో మండలవైఎ స్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జెఎసి మండలకన్వీనర్ ఎవి సురేష్, సర్పంచ్ లు డి సుందరమ్మ, ఎం చిన్నయ్య, వై స్ ఎంపీపీ ప్రతినిధి వి చిన్నారావు, లుక లాపు ప్రసాద్, లోలుగు లక్ష్మనరావు, తో పాటు మాజీ సర్పంచ్ లు వార్డు మెంబెర్స్ వై ఎస్ ఆర్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ దురుద్దేశ్యంతోనే దుష్ప్రచారం : మాజీ ఎమ్మెల్యే గొర్లె

ఎచ్చెర్ల: రాజకీయ దురుద్దేశ ంతోనే కూటమి ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానంపై దుష్ప్రచారం చేస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ విమర్శించారు. ఎచ్చెర్ల కొండపై ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వైసీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఆయన పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కాలినడక కొండెక్కి 101 కొబ్బరి కాయలు కొట్టి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు .

ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆధ్వర్యంలో పూజలు

కవిటి: వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం కు నిరాధార ఆరోపణలతో ప్రజలకు తప్పు త్రోవ పట్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కు మంచి బుద్ధిని ప్రసాదించాలని వేడుకున్నట్లు ఎమ్మెల్సీ నర్తు రామారావు తెలిపారు. ఈ మేరకు శనివారం వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు తిరుపతి వెంకటేశ్వర స్వామిని, శ్రీకాళహస్తిలో శ్రీ కాళేశ్వర స్వామిని నర్తు చామంతి రామారావు దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వర స్వామి విశిష్టతను అపవిత్రం చేసిన చంద్ర బాబును శిక్షించాలని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని వేడుకున్నట్లు తెలిపారు.

పాప ప్రక్షాళన చేసేందుకే ప్రత్యేక పూజలు: సీదిరి

పలాస: పాపప్రక్షాళన చేసేందుకే శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశామని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజు అన్నారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ తిరుమల పవిత్రతను, స్వామి వారి ప్రసాదం విశిష్టతను, శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవాన్ని, లడ్డు పవిత్రతను రాజకీయ దుర్బుతితో కావాలని ముఖ్యమంత్రి అబద్ధాలు ఆడుతున్నారని ఆరోపించారు. జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్లు అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడు తిరుమల విశిష్టతను అపవిత్రం చేసినందుకు పాప ప్రక్షాళన చేసేందుకే ప్రత్యేక పూజలు చేపడుతున్నామన్నారు. వైసీపీ అధినేత జగన్ పూజలు చేస్తామని తిరుపతి వెళ్లాలని భావిస్తే వెంటనే 30 యాక్ట్ అమలు లోకి తెచ్చారని తమ నాయకుడి కి చంద్రబాబు భయపడ్డాడన్నారు. రాష్ట్రంలో విశాఖ ఉక్కు, ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేట్ పరం చేయడం పై, పిహెచ్‌సి వైద్యుల నిరసనలు, వంటి సమస్యలను పక్కకు మళ్ళించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో లడ్డు వ్యవహారం పైకి తెచ్చారని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బోర కృష్ణా రావు, మందస ఎంపిపి డొక్కరి దానయ్య, పాలిన శ్రీనివాసరావు, ఉంగ సాయికృష్ణ వైసిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీకాకుళం
పేజీ : 2
ఆదివారం 29, సెప్టెంబరు 2024

స్వర్ణాంధ్రప్రదేశ్‌పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047 పై వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఏడాడ రాజేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. జె.పాపారావు, జి.విష్ణుమూర్తి, పి.హరి, కె.ఉగాది నాయుడు, బి.శ్రీనుబాబు, డి.అనసూయ, కె.కరుణశ్రీ, ఎల్. ఆనంద్, డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భగవంతుని పైనే రాజకీయం చేయడం తగదు

మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-మెలియాపుట్టి: భగవంతునిపై రాజకీయం చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఇటీవల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో వివాద వ్యవహారానికి సంబంధించి శనివారం మెలియాపుట్టి మండల కేంద్రంలో గల వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజ చేపట్టారు. లడ్డు తయారీ వ్యవహార విషయమై అనేక విషయాలను మాట్లాడుతునే విమర్శలు గుప్పించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తోపాటు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, వైయస్ఆర్సీపీ పార్టీ నాయకులు పల్లి యోగి, లింగాల సంజీవరావు మాస్టారు, పోలాకి జైముని రావు, అలికాన మాధవరావు, భాస్కర్ దాస్, ఋషి, శశిభూషణరావు, తేజరావు, సాములు, బాబురావు, రంగారావు, కిరణ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల విశిష్టతను అపవిత్రం చేస్తున్నారు

మాజీ మంత్రి డా. సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ దురుద్దేశంతోనే తిరుమల విశిష్టతను అపవిత్రం చేస్తున్నారని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు శనివారం పలాస ఉల్లాసపేటలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ.వెంకటేశ్వర ఆలయంలో మాజీ మంత్రి .డా.అప్పలరాజు నేతృత్వంలో పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా.అప్పలరాజు విలేకరులతో మాట్లాడుతూ తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడుతున్నారని అన్నారు. జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు, చంద్రబాబు నాయుడు పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పాప ప్రక్షాళన కోసం తిరుమలలో ప్రత్యేక పూజలు నిర్వహించదల్చినారన్నారు.దీనికి మద్దతుగా పలాస నియోజకవర్గంలో పలాస - ఉల్లాస పేట శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈరోజు ప్రత్యేక పూజలు పార్టీ నాయకులతో కలిసి నిర్వహించడం జరిగింది.

ఘనంగా గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నవయుగ కవి చక్రవర్తి,మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలు శ్రీకాకుళంలో శనివారం ఘనంగా జరిగాయి. శ్రీకాకుళంలోని పొన్నాడ వంతెన వద్ద గల మహాత్మా జ్యోతిరావ్ పూలే పార్క్ లో గల గుర్రం జాషువా విగ్రహం వద్ద దళిత సంఘాల జెఏసి నాయకులు కళ్లేపల్లి రామ్ గోపాల్, దా కంఠ వేణు, తైక్వాండో శ్రీనులు పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా గుర్రం జాషువా గొప్పతనాన్ని వారంతా గుర్తు చేసుకున్నారు. అనంతరం దళిత సంఘాల జెఏసి నేతలు కళ్లేపల్లి రామ్ గోపాల్, దా కంఠ వేణు, తైక్వాండో శ్రీనులు మాట్లాడుతూ కులవివక్షతకు వ్యతిరేకంగా, కలమే ఒక ఆయుధంగా తన కవిత్వంతో స్ఫూర్తిని అందించిన వ్యక్తి, మహాకవి గుర్రం జాషువా అని వారు కొనియాడారు. అటు జాతీయోద్యమంలో గాని, సామ్యవాద ఉద్యమంలోగాని ఆయన సమాంతరంగా యుద్ధం చేసి తన కలమే ఆయుధంగా ప్రజలలో స్ఫూర్తిని రగిలించారన్నారు. కుల వివక్షత పై ఆయన చేసిన పోరాటం భవిష్యత్తు తరాలకు కూడా దారి చూపే విధంగా, మార్గదర్శకంగా నిలిచారన్నారు. సమాజంలో బడుగు, బలహీనవర్గాల వారికి, మహిళలకు సమానత్వం కోసం కృషి చేసిన వ్యక్తి గుర్రం జాషువా అని కొనియాడారు. ఎక్కడైతే అవమానాలు పొందారో అక్కడే సత్కారాలు పొందిన మహా కవి గుర్రం జాషువా అని అన్నారు. నేటి తరం వాళ్ళు ఆ మహాకవి రచనల కోసం తెలుసుకుని అంతరాలు లేని సమాజం స్థాపనలో భాగస్వామ్యులు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జెఏసి నేతలు సింకు రమణ,ఆరిబారిక రాజు,నేతల అప్పారావు, పురుషోత్తం రాంబాబు, అబ్బాస్, పెయ్యల చంటి, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: గుర్రం జాషువా జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(పురుషుల), శ్రీకాకుళం తెలుగు విభాగం ఆధ్వర్యంలో విజయవంతంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గుర్రం జాషువా చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ పి సురేఖ పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిగతా అధ్యాపకులందరూ జాషువా గారి చిత్రపటానికి పుష్పములతో అంజలి ఘటించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పద్మభూషణ్ అవార్డు పొందిన కొద్దిమంది కవులలో జాషువా ఒకరని తెలియజేశారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎంవి సత్యనారాయణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఆర్ హరిత తెలుగు అధ్యాపకులు పివి రమణ వివిధ విభాగాధిపతులు పాత్రో, జి ఎన్ వి చలమయ్య మొదలగు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మన ఇల్లు... మార్చిలోగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

- మండల ప్రత్యేక అధికారి ప్రసాద్

విశాలాంధ్ర-ఆమదాలవలస : గతంలో ఇల్లు లేని వారికి మంజూరైన ఇంటిని వచ్చే ఏడాది మార్చి 25 లోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఆర్ వి వి ప్రసాద్ అన్నారు. శనివారం జీకే వలసలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగం గా హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ లో హౌ సింగ్ లేఅవుట్ లో మంజూరైన ఇల్లును లబ్ధిదారులు నిర్మాణం చేపడితే ప్రభు త్వం నుంచి అందే పథకం మొత్తం అందుతుందని కాలంలో నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అవగాహన సదస్సు నందు లబ్ధిదారులకు 2025 మార్చి నాటి కి పూర్తి చేయవలసిందిగా తెలిపారు. లేనియెడల లబ్ధిదారులే మిగిలిన నిర్మా ణము మొత్తము భరించవలసి వుంటుం ది వివరించారు.2025 మార్చ్ తరువాత ఆ పథకాన్ని రద్దు చేస్తారని స్పష్టం చేశా రు. లబ్ధిదారులను పూర్తి చేసేటట్లు అవ గాహన పరచి ప్రోత్సహించడమైనది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్, ఆర్ వి వి ప్రసాద్ ఎంపీడీవో ఎస్ వాసుదేవరావు, ఈ ఓ పి ఆర్ డి డి గోవిందరావు, హౌ సింగ్ ఏఈ ధర్మేంద్ర , పంచాయతీ కార్య దర్శి, వర్క్ ఇన్స్పెక్టర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. టిడిపి నాయకులు కోరుకొండ వెంకటరమణ హౌసింగ్ లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఏయూలో ముగిసిన డ్రోన్ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో పరిశోధనా కేంద్రం, రోసిస్ ప్రైవేటు లిమిటెడ్ కు చెందిన ఇన్నోవేటివ్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీ (ఐసీడీటీ) తో కలిసి ఐదు రోజుల పాటు డ్రోన్ టెక్నాలజీపై నిర్వహించిన శిక్షణా తరగతులు శనివారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీపై నైపుణ్యం సాధిస్తే మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. కెరీర్ మరింత మెరుగుపర్చుకొనేలా ముందుకు సాగాలన్నారు. శిక్షణ పొం దిన 87 మందిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీటీ ఆపరేషన్ హెడ్ పి. సాయినాథ్ కుమార్, ఆర్ అండ్ డీ హెడ్ పి. సాయిలత, మెకానికల్ ఇంజనీర్ వి.శివకుమార్, వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. రాజశేఖరరావు, వర్సిటీ డీన్లు డాక్టర్ ఎన్. లోకేశ్వరి, డాక్టర్ కె.స్వప్నవాహిని తదితరులు పాల్గొన్నారు.

ఇండివిడ్యువల్ ప్లేయర్‌గా రాష్ట్రస్థాయి పోటీలకు తరుణ్ బెహరా

విశాలాంధ్ర-కవిటి: ఇండివిడ్యువల్ ప్లేయర్ గా రాష్ట్రస్థాయి పోటీలకు తరుణ్ బెహరా ఎంపికైనట్లు జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తమరాల జయరాం తెలిపారు. శ్రీకాకుళం ఇండోర్ స్టేడియంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 విభాగం టీం ఈవెంట్ పోటీలలో కవిటి ఇండోర్ స్టేడియం నకు చెందిన తరుణ్ బెహరా (ఐదవ తరగతి) ఇండివిడ్యువల్ ప్లేయర్ గా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు తమరాల జయరాం తెలిపారు.ఈ సందర్భంగా తరుణ్ బెహరాకు ఉషోదయ యువజన సంఘం సభ్యులు, ఉషోదయ బ్యాడ్మింటన్ అసోసియేషన్, కవిటి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

విజయవంతంగా మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-కొత్తూరు : భామినీ - కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో భగత్ సింగ్ పుట్టినరోజు పురస్కరించుకొని కొత్తూరుకు చెందిన భగత్ సింగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిలుగా డాక్టరు లు ఆగతముడి అప్పల నాయుడు, కొల్ల రాజేష్, డాక్టరు అన్నేపు శశిధర్ హాస్పిటల్ సిబ్బంది హాజరయ్యారు. ఈ వైద్య శిబిరంలో 184 మంది హాజరు కాగా, కిడ్నీ పరీక్షలు, థైరాయిడ్ పరీక్షలు, ఈసీజీ , రక్త పరీక్షలు, టైఫాయిడ్, మలేరియా వంటి పది రకాల పరీక్షలు ఉచితంగా చేస్తూ, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హీర మండలము మండలం పింద్రు వాడ కు చెందిన కింజరాపు శంకర్ కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా, వైద్య ఖర్చులకు అత్యవసరంగా అవసరం ఉండడంతో 20వేల రూపాయల చెక్ ను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ఆయా గ్రామస్థులు పాల్గొన్నారు.

క్షతగాత్ర వృద్ధురాలికి రక్తదానం

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలో నౌపడ ఆర్.ఎస్ గ్రామానికి చెందిన జీరు చెంచమ్మా అనే వృద్ధురాలు దురదృష్టవశాత్తు కాలు జారిపడిపోవడంతో మక్క ఏముఖ విరిగి పోయింది. టెక్కలి జిల్లా ఆసుపత్రి వైద్యులు ఆపరేషన్ సమయం లో ఏబి పోజిటివ్ బ్లడ్ ఎక్కించాలని తెలియజేశారు. బంధువులు ఎవరు రక్తదానం చేయడానికి అందుబాటులో లేకపోవడంతో చెంచమ్మా కుటుంబ సభ్యులు టెక్కలి అభయం యువజన సేవా సంఘం వారిని కలవడం తో వెంటనే స్పందించిన అభయం సేవా సంఘం వారు జిల్లా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి తో మాట్లాడి ఏబి పోజిటివ్ బ్లడ్ డాక్టర్ బి సునీత చేతుల మీదుగా అందించినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ శ్రీనివాస బెహరా సంఘం సభ్యులు జలుమూరు శశిభూషణ్ పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం పాలవలస గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని శనివారం సర్పంచ్ ఎం.హేమలత, ఎంపీటీసీ రూపావతి ప్రారంభించారు. గ్రామంలో గల చెత్తా చెదరాలను పారిశుధ్య సిబ్బంది ద్వారా సేకరించి సంపద తయారీ కేంద్రం ద్వారా ఎరువు తయారు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయండి

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : ప్రభుత్వ

జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు లభించేలా సిబ్బంది కృషి చేయాలని డీవీఈఓ కె.తవిటినాయుడు పేర్కొన్నారు. కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జగదీశ్వరరావు, కళాశాల లెక్చరర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ప్రతి విద్యార్థి ప్రయోజకుడు కావాలన్నా సంకల్పంతో ఉత్తమంగా విద్యాబోధన జరగాలని సూచించారు. కళాశాలలో విద్యార్థుల పట్ల ఎట్టి పరిస్థితిలోను నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని అన్నారు. ప్రతి విద్యార్థిని గమనిస్తూ వారి యొక్క లోటుపాట్లు తెలుసుకుని వారిని విద్యాపరంగా ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డీవిఈఓను సన్మానించారు.

ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-మందస: మండలంలో అంబుగాం గ్రామానికి చెందిన కుప్పిలి తరినమ్మకు ఇటీవల పాముకాటుకు గురైంది. నిరుపేదైన తరినమ్మ కూలికి వెళ్తే గాని రోజు ఇళ్లు సాగదు. ఈ విషయం తెలుసుకున్న పవనపుత్ర సేవా సంస్థ ఆమెకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మజ్జి భాస్కరరావు, ఇంటెనక ఆనందరావు, కొర్నాల ధనుంజయ్, మజ్జి అనిల్, మజ్జి ప్రవీణ్, రెల్ల ఈశ్వరరావు, బల్ల మాధవరావు, మజ్జి శివ, మెండ లక్ష్మణరావు, సిందిరి హిరంబులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని పెద్దఎర్రగోవింద పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం దేవదాస్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం భగత్ సింగ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి హెచ్ఎం దేవదాస్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం దేవదాస్ మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబరు 28 న పూర్వ పంజాబ్ లోని ఖత్కర్ కలాన్ గ్రామంలో సర్దార్ కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడని, భారత స్వాతంత్ర్య సమర యోధుడని, ఆయన స్వాతంత్ర్య పోరాట శైలి నేటి యువతకు ఆదర్శమని ఆయన పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : నిస్వార్థ దేశభక్తి కి ధైర్యానికి ప్రతీకగా నాటికి నేటికీ, ,ఏనాటికైనా యువతకు స్ఫూర్తిప్రదాత షహీద్ భగత్ సింగ్ అని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాదాన రాజు అన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్ జయంతి సందర్భంగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు తాడేల లోకేశ్వర రావు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాదాన రాజు మాట్లాడుతూ బ్రిటిష్ వారి నిరంకుశ పాలన నుండి భారత దేశాన్ని విముక్తి చేయడానికి అతి చిన్న వయసులోనే ఉరి కంభం ఎక్కిన అసలుసిసలైన దేశభక్తుడు భగత్ సింగ్ అని అన్నారు. సాంఘిక శాస్త్రంలో యూరోపియన్ చరిత్రను తొలగించి నేటి తరానికి స్ఫూర్తినిచ్చే విధంగా భగతసింగ్ లాంటి భారతీయ స్వాతంత్ర్యోద్యమ నాయకుల జీవిత చరిత్రలు పాఠ్యాంశాలుగా చేర్చాలని ఆయన కోరారు. అలాగే నౌపడ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిని బి రూపావతి అధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు డి.ఉమా శంకర్, వెంకట రెడ్డి, కె.త్రినాథ రావు, డి.ఉమాదేవి,కె.రమణమ్మ, టి.విజయ లక్ష్మి, బి.నాగమణి, కె.తవిటి రెడ్డి, బి.రజని, జి.జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతి రావు, శంకర రావు, గోపాలరెడ్డి, కమల కుమారి, సుశీల దేవి, సాయి శివాని, కృష్ణ, త్రివేణి, రవి పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్: నగరంలోని ఎల్ ఐ సి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె శివ శంకర్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. వీరిరువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య కోసం తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా అర్పించాడన్నారు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదం ద్వారా ప్రజలోకి వెళ్లి వారిని చైతన్య పరిచి దేశ స్వాతంత్ర్య కోసం పాటు పడ్డాడన్నారు అలాంటి గొప్ప వ్యక్తిని జయంతి సందర్భంగా స్మరించుకోవడం మనందరి అదృష్టం అన్నారు. అదేవిధంగా నేటి యువత ఇలాంటి గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలను చదవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె వేణు, ఎన్ఎస్ఎస్ పిఓ ఎం శ్రీనివాసరావు, లైబ్రేరియన్ కమల్ కుమార్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఫోటో: జయంతి వేడుకలు: 28ఎస్‌కెఎల్ఎం02

పలాస: మండలం బ్రాహ్మణతర్లా హైస్కూల్‌లో భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ఉరికొయ్యనే ఊయల లా ఊగిన ఉద్యమ సింహం, బ్రిటీష్ వారినే బెంబేలెత్తించారని, అతి చిన్న వయస్సులోనే సమిధగా మారిన అసలు సిసలైన దేశభక్తుడు అని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు అన్నన్న మధుబాబు, గోరు వాసుదేవరావు, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యంలో లయన్స్‌క్లబ్ హర్షవల్లి సేవలు బేష్

- మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ కుమార్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఆరోగ్య సమాజం కోసం ప్రతి ఒక్కరమూ పాటు పడదామని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు. నగరంలోని రైతుబజారు జంక్షన్‌లో లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సుధీర్, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ కరణం శోభారాణితో కలసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం లేదని, దీంతో వ్యాధి ముదిరిన తరువాతే ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారని తెలిపారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారని వివరించారు. ప్రతీ ఆరు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తదితర మన ఆరోగ్యంపై మనకు ఓ అవగాహన కలుగుతుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో తీవ్రమైన ఒత్తిడి కారణంగా ప్రజలు మానసిక సమస్యల బారిన పడుతున్నారని చెప్పారు. మానసిక ఒత్తిడి జయించేందుకు యోగా, వ్యాయామం, నడక వంటి వాటిపై దృష్టి సారించాలని తెలిపారు. సుందర శ్రీకాకుళం, ఆరోగ్య నగరం నిర్మాణంలో లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి చూపుతున్న చొరవ అభినందనీయమని తెలిపారు. ఈ శిబిరంలో 283 మంది పరీక్షలు చేయించుకున్నారు.వారిలో 80 మందికి హృద్రోగ పరీక్షలు చేయించుకున్నారు. లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి వ్యవస్థాపక అధ్యక్షులు హారికా ప్రసాద్, జోనల్ చైర్మన్ కరణం శోభారాణిలు మాట్లాడుతూ ఈ ఉచిత మెగా వైద్యశిబిరంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో లభించే ఈసీజీ, 2డీ ఈఓ, ఆర్‌బీజీ, బీసీజీ వంటి వైద్యపరీక్షలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి అధ్యక్షులు వావిలపల్లి జగన్నాథనాయుడు, ఈ కార్యక్రమంలో కల్నల్ చంద్ర శేఖర్, డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, డాక్టర్లు సత్యస్వరూప్, మురళీకృష్ణ, అనిరుధ్, భాగ్యరాజ్, సీపాన రాజేష్, లావణ్య డాక్టర్ మెండ ప్రవీణ్ తో పాటు లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి సెక్రటరీ మణిశర్మ, తర్లాడ అప్పల నాయుడు రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఎన్ శ్రీనివాసరావు, ట్రెజరర్లు లక్ష్మీపతి, లక్ష్మీకాంత్, మెంబర్లు సుమన్, లక్ష్మణ్, కరణం హారిక, ఉషారాణి, తరలి, ఆకుల కృష్ణ, ఇలిసిపురం మోగా యూత్ సభ్యులు అప్పారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

టిటిడి భక్తుల మనోభావాలు పెంచేలా చర్యలు తీసుకోండి

- రాష్ట్ర సాధువు పరిషత్ అధ్యక్షులు, ఆనంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీనివాస నంద

విశాలాంధ్ర-పొందూరు: వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో దెబ్బతిన్న స్వామివారి భక్తుల మనోభావాలను తిరిగి పెంచేలా టీటీడీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాధుపరిషత్ అధ్యక్షులు, కృష్ణాపురం ఆనందాశ్రమ పీఠాదిపతి స్వామి శ్రీనివాసానంద కోరారు. తిరుమలలో శనివారం టీటీడీ ఈవో శ్యామలరావును కలిసి వినతిపత్రం అందించారు. టీటీడీ నియమ ని నిభందనలు ప్రకారం డిక్లరేషన్ ఇవ్వనిదే జగన్మోహనరెడ్డిని, ఇతర మతస్తులను తిరుమల కు అనుమతించవద్దని కోరారు. స్వామివారి లడూప్రసాదానికి, అన్నప్రసాదానికి పూర్వవైభ వం తీసుకువస్తారని కూటమి ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రి చంద్రబాబు పైనా హైందవ సమాజానికి పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు తిరుమలలో నిభందనలకు విరుద్ధంగా విశాఖ శారదాపీఠం నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయాలని ఈవో శ్యామలరావును కోరారు. టీటీడీ వైభవానికి కూటమి ప్రభుత్వ పెద్దలకు రాష్ట్ర సాధుపరిషత్ తరుపున కోరతామని తెలిపారు. సామాన్య భక్తులకు అసౌకర్యం లేకుండా బ్రేక్ దర్శనాల సమయాన్ని తగ్గించా అని టీటీడీ నిర్ణయాలలో ధార్మికసంస్థలు, పీఠాదిపతుల సలహాలు తీసుకుని బాగస్వామ్యం చేయాలని కోరారు.

జనజాతి విద్యార్థుల సమ్మేళనం... గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ-టెక్కలి: అక్టోబర్ 1,2 తేదీలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విజయనగరంలో జరిగే జనజాతి విద్యార్థుల సమ్మేళనంకు సంబంధించి గోడ పత్రికలను మండలంలో స్థానిక తహసిల్దార్ దిలీప్ చక్రవర్తి చేతుల మీదగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి, ఎస్ ఎఫ్ డి జిల్లా కన్వీనర్ సిగిలిపల్లి మదన్ కుమార్, పాతపట్నం టౌన్ కన్వీనర్ సంతోష్ కుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

విద్యా బోధనలతో సంతృప్తి పరచాలి

భవిష్యత్తులో ఆకస్మిక తనిఖీలు... నాణ్యమైన విద్య అందించాలి

ప్రధానోపాధ్యాయులు సమీక్షలో ఆర్జేడి విజయ భాస్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: విద్యా బోధనలతో సంతృప్తి పరచాలని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జోన్-1 బి. విజయ భాస్కర్ స్పష్టం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళా వేదికలో ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అప్ డేట్ అవ్వాలన్నారు. ఇటీవల శ్రీకాకుళంలో ఎచ్చెర్ల వీధిలోని పాఠశాలను సందర్శించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పాఠశాల తనిఖీలో విద్యపై ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్లు చెప్పారు. అన్ని పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు తనిఖీలకు వచ్చే వారిని గౌరవ మర్యాదలతో కాకుండా విద్యా బోధనలపై సంతృప్తి పరచాలన్నారు. భవిష్యత్తులో ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, ఉపాధ్యాయులు అంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కష్టపడి పనిచేసే సామర్థ్యంతో తనిఖీలకు వచ్చే వారిని సంతృప్తి పరచాలన్నారు. వారు వచ్చే సమయానికి ఏ పని నిర్వహించాలో ఆ పనే జరగాలని చెప్పారు. వాస్తవ పరిస్థితులు వారికి తెలియాలని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగం చేస్తున్నప్పుడే ఓపికతో పని చేయాలని, కష్టమని మానేయకుండా వృత్తిని ఆస్వాదించాలన్నారు. కష్ట నష్టాలను ఎదుర్కొని సమస్యలను అధికమించాలని చెప్పారు. పాఠశాలలో చురుకుగా ఉంటే ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. పనికిరాని వస్తువులు ఉంటే ఒక స్టోర్ రూం లేదా ఒక పక్కన ఉంచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందించి శత శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలన్నారు. డిఈఓ తిరుమల చైతన్య మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులు పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అసిస్టెంట్ కమిషనర్ లియాఖత్ అలీఖాన్ భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎలా ఉంటుందనే (స్వర్ణాంధ్ర) అంశాలపై వివరించారు. డిప్యూటీ డిఇఓ విజయ కుమారి, విలియమ్స్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు పట్ల ఉపాధ్యాయులు పాటించాల్సిన జాగ్రత్తలు పై వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఈఓలు ఆర్ విజయ కుమారి, పి. విలియంమ్స్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ లియాఖత్ అలీఖాన్, ఎస్ఎస్ఈ ఈఈ డివిఎన్ మూర్తి, ఎంఈఓలు, జిల్లాలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎస్ఏ సెక్టోరల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలంలో అక్కుపల్లి సచివాలయంలో శనివారం కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మా ఇళ్లు.. మా గౌరవం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులతో తహశీల్దార్ పి.బాల, ఎంపిడివో ఈశ్వరమ్మలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయంలో ఇళ్ల నిర్మాణం చేసిన వారికి బిల్లు రాక పోయిన వారు ఇళ్ల నిర్మాణం ఆపేసిన వారు మార్చి నెలలోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎ.ఇ శ్రీకాంత్, మండల టీడీపీ అధ్యక్షులు సూరాడ మోహనరావు, విఆర్‌వో ఇందిరాప్రియదర్శిని, అసిస్టెంట్ ఇంజనీరు వి.జగదీష్, కోనేరు కామేశ్వరరావులు పాల్గొన్నారు.

ఉద్దాన ప్రాంతాభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-మందస: రాష్ట్రంలో టీడీపీ,కూటమి ప్రభుత్వాల పాలనలోనే ఉద్దాన ప్రాంత గ్రామాలు అభివృద్ధి చెందాయని, కాంగ్రెస్, వైసీపీ పాలనలో అభివృద్ధి కోసం పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వ పాలనతోనే అభివృద్ధి సాధ్యమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. శనివారం మండలంలో బేతాళపురం గ్రామానికి 90లక్షలతో నిర్మించే తారురోడ్డుకు భూమిపూజ చేశారు. బేతాళపురం, రాంపురం, దున్నవూరు, బాహాడపల్లి పంచాయతీలకు చెందిన గృహనిర్మాణ లబ్ధిదారులతో గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఉద్దాన గ్రామాలాభివృద్ధి కోసం కృషి చేస్తానని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసిపి శ్రేణుల పూజలు

విశాలాంధ్ర-కొత్తూరు : వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మండలం నేరడి కొండపై వెలిసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో పూజలుడ్రే నిర్వహించారు వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రెటరీ భూర్లె శ్రీనివాసరావు మండల నాయకులు నరసింహారెడ్డి భవాని ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

పలు కార్యక్రమాల్లో హౌసింగ్ నోడల్ మండల విద్యాశాఖ అధికారి

విశాలాంధ్ర-జలుమూరు: గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లు నిర్మాణాలను 2025 మార్చి నెల చివరి నాటికి పూర్తి చేయాలని సారవకోట మండల హౌసింగ్ నోడల్ అధికారి మరియు మండల విద్యాశాఖ అధికారి మద్దు వెంకటరమణ లబ్ధిదారులను కోరారు. సారవకోట మండలం నవతల గ్రామంలో శనివారం జరిగిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణం పూర్తి చేయాలని లేదంటే ఇల్లు రద్దు అవుతాయని ఆయన లబ్ధిదారులను కోరారు. స్వచ్ఛ ఈ సేవలో భాగంగా నవతల పాఠశాలలో గ్రామ సచివాలయం ఆధ్వర్యంలో జరిగిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఆయనతోపాటు సచివాలయ సిబ్బంది స్థానికులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఖర్మ ఫలం నుండి ఏ ఒక్కరూ తప్పించుకోలేరు...

ఎంపీపీ కడియాల పద్మా ప్రకాష్

విశాలాంధ్ర-కవిటి: దైనందిక జీవితంలో కర్మఫలం నుండి ఏ ఒక్కరు తప్పించుకోలేరని ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు జగతి ఆంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద వైయస్సార్ పార్టీ పిలుపు మేరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుపతి లడ్డూ ప్రసాదం పై జరుగుతున్న నిరాధార ఆరోపణల పై ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుద్ధి చేకూరాలని స్వామివారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ మాట్లాడుతూ దైనందిక జీవితంలో మనం చేసే పాప పుణ్యాలను భగవంతుడు గమనిస్తుంటాడని నిరాధార ఆరోపణలు చేసి ప్రజలను రెచ్చగొట్టడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, పిఏసిఎస్ మాజీ చైర్మన్లు దేవరాజ్ సాహూ, పులకల శ్రీరాములు, కర్రీ సత్యనారాయణ, ఎన్ని అశోక్, దుద్ది సతీష్, మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు, మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రాజపురంలో... మండలంలోని రాజపురం గ్రామపంచాయతీలో వున్న శ్రీ కోదండరాముల వారి దేవాలయంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తిరుపతి లడ్డూ ప్రసాదం పై జరుగుతున్న నిరాధార ఆరోపణల పై శుద్ధి చేకూరాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకొన్నారు.కాలమే నిజాన్ని నిగ్గు తెలుస్తుందని అన్నారు.ఖర్మ ఫలం నుండి ఏ ఒక్కరూ తప్పించుకోలేరని వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్పిటిసి సభ్యులు సనపల క్రిష్ణారావు, బుడంకాయల వెంకటరమణ, లొట్టి సోమేశ్వర రావు, సప్పటి డిల్లేశ్వరరావు, క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బెలగాం లో... కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని నిరాధార ఆరోపణలతో ఆపవిత్రం చేసిన నారా చంద్రబాబు నాయుడు పాపానికి ప్రక్షాళన కోరుతూ బెలగాం గ్రామంలో పోలమ్మ తల్లి గుడిలో బెలగం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరావు, వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నేతాజీ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పజల్లో అవగాహన పెంచేందుకే ఉచిత వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-సంతబొమ్మాలి : ప్రభుత్వ వైద్య విధానం పై అవగాహన పెంచేందుకే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, సంతబొమ్మాలి మండలం మాజీ వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు, సంతబొమ్మాలి మండలం తెలుగుయువత ఉపాధ్యక్షుడు సూరాడ రాయుడు అన్నారు. శనివారం మేఘవరం పంచాయతీ సూరాడవానిపేట, మరువాడ పంచాయతీ గుడ్డుమీదపేట, చొక్కరవానిపేట, యం మరువడ, సీ మరువాడ, డి మరువాడ, గ్రామాల్లో, బోరుభద్ర ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అవని ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాల్లో ఆయా గ్రామాల ప్రజలకు ఉచిత తనిఖీలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో, ఆయా గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, ప్రజలు ఉన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పై సాచివేత ధోరణి తగదు : ఎస్టీయూ

విశాలాంధ్ర-కొత్తూరు. రాష్ట్ర విద్యాశాఖామంత్రి పాఠ శాలల ఆకస్మిక తనిఖీలను మేము స్వాగతిస్తున్నామని అయితే ఈ మాదిరిగా రాష్టంలో ఉన్న నలభై నాలుగు వేల పాఠశాలలను సందర్శించిన తరువాతే ఉపాధ్యాయ సమస్యలను వింటామనేటట్లు వారి ధోరణి కన్పిస్తుందని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు యస్.వి.రమణ మూర్తి అన్నారు. రాష్టంలో ఉన్న ప్రతీ పాఠశాలలో ఉన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలిస్తామ ని చెబుతామన్న మంత్రి మాటలు బాగానే ఉన్నా మరి ఎన్నికల ముందు ఉద్యోగులుకు ఇచ్చిన హామీల సంగతేంటని? 117ఉత్తర్వులు రద్దు చేసి ప్రాథమిక విద్యా వ్యవస్థను గాడిలో పెడతామన్న హామీ నేడు ఏమైందని అన్నారు. ఆయన ఉపాధ్యాయ సమస్యల సేకరణలో భాగంగా కొత్తూరు మండలంలో పలుపాఠశాలలను సందర్శించారు. ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తూరు నందు ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ, మండల నాయకులు జి.రమణ,పలువురు ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

మండల స్థాయి ఎస్సే రైటింగ్, డిబేటింగ్ పోటీలు

విశాలాంధ్ర-టెక్కలి: స్వర్ణాంధ్ర 20047 పేరుతో మండల స్థాయి ఎస్సే రైటింగ్, డిబేటింగ్ పోటీలు శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ మండల స్థాయి పోటీలలో డిబేటింగ్ లో ప్రథమ స్థానం జెడ్పి జిహెచ్ఎస్ టెక్కలి విద్యార్థిని ఆర్.రష్మిక సంతోషి కైవసం చేసుకుంది. అలాగే ఎస్సే రైటింగ్ ప్రథమ స్థానం జడ్పిహెచ్ఎస్ పాఠశాల పోలవరం విద్యార్థిని కె.జాహ్నవి కైవసం చేసుకుంది. పోటీలలో గెలిచిన విద్యార్థులకు స్థానిక గవర్నమెంట్ హై స్కూల్ ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రోణంకి.శ్రీనివాసరావు అభినందించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణీతలుగా టి ధర్మారం మాస్టారు, ఎం ధనంజయ రెడ్డి లు వ్యవహరించారు.

విద్యార్థుల్లో నైపుణ్యం వెలికి తీయాలి

పాఠశాల కరెస్పాండంట్ బల్లెడ కృష్ణారావు

విశాలాంధ్ర-కవిటి: విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించాలని పాఠశాల కరెస్పాండంట్ బల్లెడ కృష్ణారావు అన్నారు. ఈ మేరకు శనివారం కే కొత్తూరు ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాల లో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ మాట్లాడుతూ ఈ నెల 26,27 వ తేదీ లో విశాఖపట్నంలో భారతీయ విద్యా కేంద్రం వారు నిర్వహించిన సమితి స్థాయి జ్ఞాన విజ్ఞాన మేళా మరియు సంస్కృతి మహోత్సవ పోటీ లు నిర్వహించారు. ఈ పోటీలో కే కొత్తూరు ఆర్ష విజ్ఞాన భారతి విద్యార్థులు పాల్గొని శిశు వర్గ కథ కథనం లో బల్లెడ్ శ్రీ దీక్షిత ప్రథమ స్థానం, శిశు విభాగం లో సంస్కృతి బోధ పరియోజన లో ప్రథమ స్థానం బి లయ, కె చైతన్య, ఎస్ యస్వంత్ నారాయణ, బాల వర్గ జానపద నృత్యం లో జాలరి పాట కు ద్వీతీయ స్థానం, బాల వర్గ మట్టి బొమ్మలు పోటీలో లండ యోగేష్ ద్వితీయ స్థానం కనీసం చేసుకున్నారు. ఈ సందర్భంగా హర్ష విజ్ఞాన భారతి కరస్పాండెంట్ బల్లెడ కృష్ణారావు,బి. వి. కె జెనెరల్ బాడీ మెంబెర్ జి. దాసప్ప, పొందల జానకిరామయ్య, కవిటి పాఠశాల ప్రభంధకారిని కమిటీ అధ్యక్షులు బల్లెడ యాజ్ఞానానందం ,ప్రధానచర్య అనిల్, శిరీష, సుహాసిని, మాదికమ్మ, జ్యోతి, రాజేశ్వరి, అంజలి, డి. జ్యోతి, ఝూన్సీ, అంజలి మహరణ, లక్ష్మి, అశోక్, రాజేష్, తల్లి దండ్రులు అభినందనలు తెలియజేశారు.

పశుసంవర్ధక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పశువైద్య కళాశాల సందర్శన

విశాలాంధ్ర-గరివిడి : స్థానిక పశు వైద్య కళాశాలను ఏం. ఏం. నాయక్, ప్రిన్సిపల్ సెక్రెటరి, పశు సంవర్ధక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ సందర్శించారు. కళాశాల ప్రధాన భవంతిని సందర్శించి భవంతి నిర్మాణ కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. అనంతరం పశుగణ క్షేత్ర భవనము, బాలుర, బాలికల వసతి గృహాలను సందర్శించారు. "స్వచ్ఛతాహి సేవ" కార్యక్రమంలో భాగంగా వారు కళాశాల ప్రాంగణంలో అశోక చెట్టు యొక్క మొక్కలను నాటారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కళాశాలలో జరుగుతున్న వివిధ జాతీయ సేవ కార్యక్రమాల గురించి ముచ్చటించారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమం తప్పకుండా చెట్లను నాటలని, నాటిన చెట్లను జాగ్రతగా పెంచాలని, తద్వారా విద్యార్థులలో సేవ దృక్పథం నెలకొంటుందని తెలిపారు. బోధన మరియు బోధనేతర సిబ్బంది యొక్క సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు మరియు కళాశాలకు రావాల్సిన నిధులను సకాలంలో అందిస్తామని తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. మక్కెన శీను కళాశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాల గురించి కావలసిన సదుపాయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డా.సుధారాణి, విద్యార్థి సంబంధ వ్యవహారాల అధికారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. షేక్ మస్తాన్ బి, డా. బి. ప్రకాష్ కుమార్, డా. వై. ఆర్. అంబేడ్కర్, డా. జి. యస్. హరిత, డా. యస్. గంగు నాయుడు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలకు దూరం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలకు దూరంగా ఉండొచ్చని కమిషనర్ కె అప్పలరాజు వెల్లడించారు. నెల్లిమర్ల నగరపంచాయతీలో శనివారం నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. కాలువులలో పూడికలు ఎప్పుడికప్పుడు తొలగించాలని చెప్పారు. రోడ్లపై చెత్తను తొలగించాలని వెల్లడించారు. దోమల నివారణకు స్ప్రేయింగ్ చేయించాలని ఆదేశించారు. ప్రతిరోజు రిజర్వాయర్ లో క్లోరినేషన్ చేసిన తరువాతే నీటిని విడుదల చేయాలని చెప్పారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమా భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

కొండగుంపాంలో భగత్ సింగ్ జయంతి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ జయంతి సిపిఐ మండల నాయకులు మొయిద పాపారావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. భగత్ సింగ్ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. దేశ స్వతంత్ర సముపార్జన కోసం ఆయన ఎనలేని కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో లెంక రాజారావు, పోలి పల్లి సూరి, రెడ్డి సత్యం, బండి ఆదినారాయణ పాల్గొన్నారు.

1500 లీటర్ల బెల్లంఊటలు ధ్వంసం

విశాలాంధ్ర-వంగర: మండలంలో రాజులగుమ్మడ గ్రామ సమీపాన సుమారుగా 1500 లీటర్ల నాటుసారా బెల్లం ఊటలు ను గుర్తించి ధ్వంసం చేసిన ట్లు వంగర ఎస్ఐ షేక్ శంకర్ వెల్లడించారు. శనివారం నాడు రాజుల గుమ్మడ చుట్టు పక్కల నాటు సారా ఊటలు ఉన్న ట్లుస మాచా రం మేరకు తమ సిబ్బందితో రాజుల గుమ్మడ గ్రామ సమీపాన పరిశీలించి నాటు సారా ఊటలను పట్టుకొన్నారు. నాటుసారా బెల్లం ఊటలు డ్రమ్ములతో గుర్తించి ఊటలను పూర్తిగా ధ్వంశంచేసినట్లు ఎస్ ఐ శంకర్ పేర్కొన్నారు. ఎస్ఐ శంకర్ పోలీసులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-టెక్కలి: విద్యార్థులు కళ్ళు పై తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రంగారావు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకిపల్లి స్కూల్ చిల్డ్రన్ ఐస్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న సుమారు 180 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి అవసరమైన సూచనలు, అవసరమైన వారికి కళ్ళజోళ్ళు సూచించారు. అనంతరం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పొట్నూర్ జగదీశ్వరరావు మాట్లాడుతూ చదువు తున్న విద్యార్థులకు కళ్ళు, ఆరోగ్యం చాలా ముఖ్యమని ఇటువంటి సమస్యలు గుర్తించకపోతే భవిష్యత్తులో చదువులు మరింత వెనక బడతారని తెలిపారు. కార్యక్రమంలో కె.దాలయ్య ,కె.నారాయణరావు, పి.చిన్నారావు, పోలాకి రుషి, కె.మురళీకృష్ణ, బి.ఆనందరావు, కె.సుధారాణి, సిహెచ్.భారతి, టీ.వైకుంఠ రావు, ఎం.మోహినికుమారి, రమేష్, ఆశా వర్క్ వై. అన్నపూర్ణ పాల్గొన్నారు.

ప్రకృతిసేద్యం పాఠ్యాంశాల రచయిత గౌరీశ్వరరావు కు సన్మానం

విశాలాంధ్ర-వంగర: మండలంలో కొత్తవలస గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్,ప్రకృతి సేద్య రైతు పెంకి గౌరీశ్వరరావు ను నాబార్డు డి డి ఎమ్ ఘనంగా సన్మానించారు. ప్రకృతి వ్యవసాయం రైతు ప్రకృతివ్యవసాయం పాఠ్యాంశాల రచయిత రాష్ట్ర పతి అవార్డు గ్రహీత పెంకి గౌరీశ్వరరావు నుశక్రవారం తోటపల్లి జట్టు సంస్థ ఆధ్వర్యంలోఈ సత్కారం జరిగింది. నాబార్డు డి డిఎమ్ పి దినేష్ రెడ్డి పార్వతీపురం జిల్లా టూరిజం అధికారి ఎస్ నారాయణ రావు జిల్లా విద్యాశాఖ అధికారి జి .పగడాలమ్మ, డి పి ఎం షణ్ముఖ రావు రీజనల్ కోఆర్డినేటర్ వి క్రిష్ణారావుజట్టు సంస్థ వ్యవస్థాపకఅధ్యక్షులు డి పారి నాయుడులుసత్కరించారు. ఈ సందర్భంగా దినేష్ రెడ్డి మాట్లాడుతూ గౌరీశ్వరరావు గత పదేళ్లుగా దేశీయవరి పంటలు మామిడి జీడి సపోట తదితర పంటలను పొలాల్లో సాగుచేస్తున్న సంగతి తెలిసిందే.

స్విమ్మింగ్ క్రీడాకారులు హాజరవ్వాలి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : జిల్లా స్కూల్ గేమ్స్ ఎంపికల్లో భాగంగా సిమ్మింగ్ క్రీడలో అండర్ పహ14, అండర్ 17 పురుష మరియు స్త్రీ అభ్యర్థులు 1- 10- 2024న హాజరవ్వాలని జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ కృష్ణంరాజు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు విజయనగరం ఆక్వా స్పోర్ట్స్ లో సెలక్షన్స్ జరుగుతాయని అలాగే 1- 10- 2024 ఉదయం 9 గంటలకు హాజరయ్యి రిపోర్టింగ్ ఇవ్వాలని వచ్చిన విద్యార్థులు ఎండీఎం అక్టెన్స్ తో పాటు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలని జిల్లా స్కూల్ గేమ్ సెక్రటరీ కృష్ణంరాజు తెలిపారు.

అండర్ 19 బాలికలు కబడ్డీ పోటీలను ప్రారంబించిన అర్ ఐ ఒ ఆదినారాయణ

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: అండర్ 19 స్కూల్స్ గేమ్స్ కబడ్డీ బాలికలు ఎంపిక పోటీలను ఇంటర్ బోర్డు ప్రాంతీయ ఉప సంచాలకులు ఎం.ఆదినారాయణ ప్రారంబించారు. శనివారం నగరంలో బాలికలు హై స్కూల్ మైదానంలో జరిగిన ఎంపిక పోటీలకు ఇంటర్ విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు.ఎంపిక పోటీల్లో జిల్లా జట్టును ఎంపిక చేయడం జరిగింది..కార్యక్రమాన్ని ఉద్దేశించి అర్ ఐ ఒ మాట్లాడుతూ కబడ్డీ అంటే విజయనగరం జిల్లాకు మంచి పేరు ఉందని దానిని గుర్తించే విధంగా జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర పోటీల్లో బాగా ఆడి.జిల్లా పేరును నిలబెట్టలన్నారు. కార్యక్రమంలో అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి కృష్ణ,వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

విత్తన బంతులు పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు శనివారం కొత్త అగ్రహారం బి.పి.ఎం.స్కూల్ వద్ద విత్తన బంతులు తయారు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ సెక్రెటరీ గుంపిన నారాయణరావు మాట్లాడుతూ దేశం మొత్తం మీద ఒక కోటి విత్తన బంతులు పంపిణీ చేయాలని ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు వీటి పట్ల అవగాహన వచ్చేలా వారిని భాగస్వామ్యం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వాసవీ వనిత క్లబ్ అధ్యక్షురాలు పలుకూరి ప్రభావతి, వాసవీ క్లబ్ అధ్యక్షుడు చెన్నా జనార్ధనరావు, కోశాధికారి విజ్జపు విజయ్ కుమార్, జి.ఇందిర, వజ్రపు కృష్ణారావు, రీజియన్ సెక్రెటరీ సముద్రాల నాగరాజు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్ ప్రోగ్రాం

ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ విఎన్ మూర్తి

విశాలాంధ్ర- శృంగవరపుకోట :శృంగవరపుకోట మండలం పోతనపల్లి గ్రామం లో సాయి రంగ పాలిటెక్నికల్ కళాశాల యందు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు సీడ్ బాల్ కార్యక్రమాన్ని కళాశాల విద్యార్థిని విద్యార్థులు పర్యావరణహితమైన సీడ్ బాల్ ప్రోగ్రాం ని ఏర్పాటు చేసి బాల్స్ తయారు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విఎన్ మూర్తి మాట్లాడుతూ ఆయుర్వేద విత్తనాలతో పాటు వేపా మునగా జామ సీతాఫలం వంటి విత్తనాలను సీడ్ బాలుగా తయారుచేసి మైదాన మరియు ఎత్తైన ప్రదేశాలలో వాటిని ఈ వర్షాకాలంలో విసరడం ద్వారా పర్యావరణ మూలమైన మొక్కలను పెంపొందించవచ్చని సర్కిల్ ఇన్స్పెక్టర్ వి ఎస్ మూర్తి తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూత్ ఎస్.కోట అధ్యక్షులు శివకుమార్ సెక్రెటరీ విజయ్ కుమార్ కోశాధికారి సురేష్ కుమార్ మరియు రీజనల్ బాలనాగు శ్రీనివాస్ జిల్లా గవర్నర్ ఆత్మకూరు సాంబమూర్తి మరియు విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణాలు పూర్తి చేయండి

బిల్లులు చెల్లిస్తాం : ఎంపీడీవో కృష్ణంరాజు

విశాలాంధ్ర-చీపురుపల్లి : మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి నిర్మాణాలను పూర్తిచేయాలని ఎంపీడీవో కే కృష్ణంరాజు లబ్ధిదారులకు సూచించారు.. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండలంలో గల హౌస్ ప్రభుత్వ హౌసింగ్ స్కీం లబ్ధిదారులతో ఆయన సమావేశం అయ్యారు.. ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్కీమ్ పనులు వివిధ దశల్లో నిలిచిపోవడంతో బిల్లులు బకాయి ఉన్నాయని, వివిధదశల్లో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను త్వరితగత్రా చేపట్టి పూర్తి చేయాలని ఇంటి నిర్మాణాలు పూర్తి చేసిన పక్షంలో పూర్తిస్థాయిలో బిల్లులు పొందే అవకాశం ఉందని ఎంపీడీవో కృష్ణంరాజు లబ్ధిదారులకు వివరించారు. మన ఇల్లు మన గౌరవం అనే ప్రోగ్రాం కింద గృహ నిర్మాణ శాఖ ఏఈ ఆధ్వర్యములో చీపురుపల్లి గ్రామములో గల హౌసింగ్ లబ్ధిదారులతో ఒక మోటివేషన్ సమావేశం నిర్వహించారు. చీపురుపల్లి గ్రామ సచివాయము-2 లో సమావేశము ఏర్పాటు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఇప్పటివరకు మంజూరు అయి వివిధ దశలలో వున్నా ఇళ్లని 25-09-2025తేదీలోగా పూర్తిచేయవలసినదిగా లబ్ధిదారులకు తెలియ చేశారు.

పోలీస్ స్టేషన ను సందర్శించిన చీపురుపల్లి డిఎస్పీ



విశాలాంధ్ర -రాజాం: చీపురుపల్లి డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రాఘవులు ఈరోజు రాజాం పోలీస్ స్టేషన్ ను సందర్శించి, స్టేషన్ రికార్డు లను పరిశీలించి రాజాం పట్టణం లో ట్రాఫిక్ , నేరాల నియంత్రణ పై పలు సూచనలు చేశారు.టౌన్ సీఐ కె.అశోక్ కుమార్, రూరల్ సిఐ హెచ్. ఉపేంద్ర, ఎస్ఐ వై. రవి కిరణ్ లు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు ప్రాయశ్చిత్త హోమం

జనసేన ఇన్చార్జ్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : హిందూ ధర్మ పరిరక్షణ అర్థం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చీపురుపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నాడు ప్రాయశ్చిత్త హెూమాన్ని నిర్వహించినట్లు ఆ పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గద్దె బాబురావు, చీపురుపల్లి టిడిపి మాజీ ఎంపీపీ రౌతు కామునాయుడు, టీడీపి పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గవిడి నాగరాజు, రెడ్డి లక్ష్మణరావు బిజెపి మండల పార్టీ నాయకులు ఇప్పిలి నీలకంఠం, బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాస్,పాల్గొని శ్రీనివాసరావు దీక్షకు సంఘీభావం తెలిపారు. జనసేన పార్టీ మెరకముడిదం మండల అధ్యక్షులు రౌతు కృష్ణవేణి నాయుడు జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కోట్ల కృష్ణ, సిడగం రామచంద్రరావు ఎచ్చెర్ల లక్ష్మనాయుడు సిగ తవిటి నాయుడు పంటల సత్యనారాయణ రేగాన అప్పలనాయుడు జనసేన శంకర్ శివరాం సత్యనారాయణ, బంటుపల్లి గౌరీ శంకర్, కర్ణపు కనకరాజు సత్య, కొండ్రు లక్ష్మణ దాసరి వెంకన్న మరియు జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీరమహిళలు హిందూ ధర్మ ప్రచారకులు పాల్గొనడం జరిగింది. అనంతరం వక్తలు మాట్లాడుతూ గత పాలకులు తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాధం లో ఉపయోగించే ఆవు నెయ్యి లో జంతువుల కొవ్వు అవశేషాలు కలిపి ఎంతో పవిత్రంగా హిందువులు స్వీకరించే తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసినందుకుగాను గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు సనాతన ధర్మ పరిరక్షణర్థం ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టి హిందూ సనాతన ధర్మ పరిరక్షణ ధ్యేయంగా 11రోజులపాటు నిర్వహించి సనాతన ధర్మం పట్ల ప్రజలను కార్యోన్ముఖులను చేసేందుకు కంకణబద్దులు అయ్యారు అని కొనియాడారు. వారికి సంఘీభావంగా ఈరోజు చీపురుపల్లి నియోజకవర్గం లో జనసేన పార్టీ ఇంచార్జి విసినిగిరి శ్రీనివాసరావు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దీక్షపూని ప్రాయశ్చిత్త హెూమాన్ని నిర్వహించారు. దీని ముఖ్య ఉద్దేశం తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదములు అపవిత్రం జరిగిందో దానికి పాపపరిహార నివారణ ధ్యేయంగా ప్రజలందరి తరఫున భగవంతుని వేడుకుంటూ ప్రజలందరినీ సుఖశాంతులతో చల్లగా చూడాలని ఆ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నారు.

అనధికార కట్టడాలు, ఆక్రమణలను ఉపేక్షించబోం

విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: అనధికార కట్టడాలు, ఆక్రమణలను ఉపేక్షించ బోమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య హెచ్చరించారు. శనివారం విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రణాళిక అధికారులు, కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించి, స్థానిక సమస్యలను తెలుసుకునే అవి పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. రహదారులపై ఇసుక గాని, డెబ్రిస్ గాని, పిక్క గాని ఉండకుండా చూడాలన్నారు. రహదారికి అడ్డంకులు కలిగించిన వారిపై అపరాధ రుసుములు విధించాలని ఆదేశించారు. విజయనగరంలోని అన్ని బడ్డీ కొట్టులకు ఆకర్షణీయమైన పెయింట్లు దుకాణదారులే వేయించుకునే విధంగా చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రస్తుతం ఉన్న బడ్డీలను యథాతథంగా ఉంచుతూ, కొత్తగా బడ్డీలు ఏర్పాటు కాకుండా చూడాలన్నారు. నగరంలో ఉన్న బడ్డీలను క్రమబద్ధీకరించాలని చెప్పారు. ఎక్కడైనా అనధికారి కట్టడాలు, ఆక్రమణలు తమ దృష్టికి వస్తే సంబంధిత సచివాలయ ప్రణాళిక కార్యదర్శులే సమాధానం చెప్పాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏసిపి అమ్మాజీరావు, టిపిఓ ఫిలిప్,టౌన్ సర్వేయర్ సింహాచలం పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును సమర్థవంతంగా అమలుచేయాలి

సిటూ జిల్లా అధ్యక్షుడుశంకరరావు

విశాలాంధ్ర-వంగర: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును సమర్థవంతంగా అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు పి శంకరరావు డిమాండ్ చేశారు. అక్టోబర్ 1న రాజాంలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన, లేబర్ ఆఫీసు వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ వంగర మండలంలోని అరసాడ, నీలయ్య వలస, సంగా%శీ%, మగ్గూరు, ఎం సీతారాంపురం తదితర గ్రామాలలో శనివారం ఆటోద్వారా ఈ గ్రామాల్లో ప్రచారంలో భాగంగా భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తున్న చోటకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న క్లయములను వెంటనే పరిష్కరించాలని, రిజిస్ట్రేషన్లు, రెన్యువల్ చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. అత్త సొమ్ము అల్లుడు ధారపోసినట్లుగా గత ప్రభుత్వం 450 కోట్లు నిర్మాణ రంగకార్మికుల తాలూక డబ్బులను దారి మళ్లించిందని విమర్శించారు. ప్రస్తుతం ఉచిత ఇసుక లేకకార్మికులకు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణం ఉచిత ఇసుకను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఇలాడా జగన్మోహన్ భవనిర్మాణ కార్మిక సంఘం వంగర మండల నాయకులు ఆదినారాయణ, గౌరు నాయుడు, రామారావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కై తిరుమల ప్రతిష్టను దెబ్బతీస్తారా ?

- తిరుమల విషయం లో బాబు తీరు అక్షేపనీయం
- మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: రాజకీయ లబ్ధి కోసం తిరుమల ప్రతిష్టను దెబ్బతీసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరు ఆక్షేపనీయమని మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. వైసిపి రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పిఎన్ కాలనీలోని నారాయణ తిరుమలలో వైసీపీ శ్రేణులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో తిరుమల ప్రతిష్టను పెంచేందుకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం తిరుమల ప్రతిష్ట దెబ్బతినేలా నెయ్యిలో కొవ్వు పదార్థాలు కలిసాయని అనడంతో యావత్ హిందూ సమాజం దిగ్భ్రాంతికి లోనైందని, స్వయానా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగునా అని ప్రశ్నించారు. కూటమి నాయకుల ఆరోపణ ల నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరుమల వెళ్లేందుకు నిర్ణయిస్తే దాన్ని కూటమి ప్రభుత్వం అడ్డుకోవడం తగునా అని ప్రశ్నించారు. కూటమి పాలనలో ఇప్పటికే వైసీపీ శ్రేణులపై దాడులు జరుగు తున్నాయని ఇది చాలదన్నట్లు, దేవుని విషయంలో కూడా నిందలు వేయడం సబబు కాదన్నారు. ప్రజలు కూటమి నాయకులకు మంచి అవకాశం ఇచ్చారని రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా శ్రేయస్సుకు పాటుపడాలని కోరారు. ప్రజలకు ఈ ప్రభుత్వం మంచి చేయాలని ఆకాంక్షిస్తూ, కూటమి నాయకులకు మంచి బుద్ధి కలగాలని దేవుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తే ఆహ్వానిస్తామని, తప్పు చేస్తే ప్రశ్నిస్తామని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, మెంటాడ స్వరూప్, ఎన్ని ధనుంజయ రావు, పొన్నాడ రుషి, అలపాన త్రినాధరావు తదితరులు ఉన్నారు.